తెలుగు జాతి ఉన్నంత వరకు వైఎస్సార్ జ్ఞాపకాలు పదిలం


ఎస్.కోట: దేవీ జంక్షన్‌లో దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ కన్వీనర్ కడుబండి శ్రీనివాసరావు తదితరులు


వేపాడ: కేక్ కట్ చేసిన ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ తదితరులు


బొండపల్లి: బజారు కేంద్రంలో వైఎస్సార్ జయంతి


గంట్యాడ: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహామూర్తి, పార్టీ నాయకులు


చీపురుపల్లి రూరల్: గరివిడి పట్టణంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు


చీపురుపల్లి: మహానేత విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఉన్నంత వరకు మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకాలు పదిలంగా తెలుగు వారి గుండెల్లో నిలిచి ఉంటాయని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలకు అభిమానులు, పార్టీ శ్రేణులు క్షీరాభిషేకాలు చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అభిమానులు, శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


కొత్తవలస : కొత్తవలస జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నెక్కల నాయుడుబాబు


గజపతినగరం రూరల్: పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


మెరకముడిదాంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


దత్తిరాజేరు : ఆర్ రామచంద్రాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


గుర్ల: కెల్ల జంక్షన్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


జామి: దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా జామిలో రక్తదాన శిబిరం

పాన్‌షాపులకు జరిమానా

గజపతినగరం రూరల్: మండల కేంద్రంలోని పాఠశాల, కళాశాలకు దగ్గర్లో నిర్వహిస్తున్న మూడు పాన్ షాపులకు జరిమానా విధించినట్టు గజపతినగరం సీఐ ఏబీ రమణ తెలిపారు. ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో భాగంగా విద్యా సంస్థలకు దగ్గర్లో ఉన్న పాన్‌సాపుల్లో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మడం వల్ల విద్యార్థులు మత్తుకు బానిసలవ్వుతున్నారని అందువల్ల అమ్మకాలు జరుపుతున్న షాపులకు జరిమానా విధించామన్నారు.

తనిఖీలలో స్థానిక ఎస్‌ఐ కిరణ్‌కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశరావు పట్నాయక్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సన్యాసిరావుతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చర్యలు తప్పవు

చీపురుపల్లి రూరల్(గరివిడి): యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల వంటి వాటిని అక్రమంగా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని చీపురుపల్లి సీఐ ఎస్.శంకరరావు హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గరివిడి పట్టణంలోని ఇంజినీరింగు కళాశాల, విద్యాసంస్థలు సమీపంలో ఉన్న దుకాణాల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు,ఇ తర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. ఏఎస్‌ఐ రమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాల తనిఖీ

గుర్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల పరిసర ప్రాంతాల్లోని ఉన్న దుకాణాలను ఎస్‌ఐ పి.నారాయణ రావు మంగళవారం తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో అమ్ముతున్న సామాన్లు పరిశీలించారు. నిషేధిత గుట్కాలు అమ్మిన దుకాణదారులపై కేసులు నమోదు చేశారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

గుర్ల: పంచాయతీలు అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది భాగస్వామ్యం కావాలని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పంచాయతీలు ఆర్థికంగా పురోగతి సాధించడానికి స్థానిక ప్రజాప్రతినిధిలతో కలిసి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వర ప్రసాద్, ఈవోపీఆర్‌డీ అన్నపూర్ణదేవి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఎంపీపీకి సన్మానం

వేపాడ: ఎంపీపీ దొగ్గ సత్యవంతుడును వైఎస్సార్ సీపీ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా నియమించిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు సత్యవంతుడును మంగళవారం సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగ్గుబాబు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర్రావు, నిరుజోగి వెంకటరావు, పైడిబాబు, బాలబాబు, శ్రీను, వంటాకు బాస్కర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి

గజపతినగరం : పంచాయతీలు అబివృద్ధి చెందాలంటే ముందస్తుగా నిర్దిష్టమయిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అన్నారు. మంగళవారం గజపతినగరం పాత మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.కళ్యాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంచాయతి పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 2024 – 25వ సంవత్సరానికి సంబంధించి ప్రతీ ఒక్కరు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు, ఈవోపీఆర్‌డీ సుగుణాకరరావులతో పాటు గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతిపై అవగాహన

వేపాడ: పంచాయతీల పురోగతిపై సచివాలయ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి వుండాలని ఎంపీడీవో సిహెచ్.సూర్యనారాయణ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై సచివాలయ సిబ్బందికి మంగళవారం అవగాహన కల్పించారు. పంచాయతీలో తొమ్మిది అంశాలలో ఏదో ఒక అంశంపై మన మండలం, అవార్డుకు అర్హత సాధించేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. అవార్డు పొందిన పంచాయతీకి కోటి రూపాయలు అభివృద్ధి నిధులు విడుదల అవుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం

వేపాడ: జాతీయ ఉపాధి హామీ పథకంలో రైతు పొలాల్లో పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుట్టినట్టు ఏపీవో ఆదిలక్ష్మి తెలిపారు. మండలంలో కొండగంగుబూడిలో మంగళవారం పండ్ల తోటల ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ఐదు సెంట్లు నుంచి ఐదు ఎకరాల్లోపు వున్న చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకానికి అర్హులన్నారు. నిమ్మ, డ్రాగన్, సపోట, జీడి, మామిడి, తదితర రకాలు పండ్ల తోటలు పెంపకం చేపట్టవచ్చునని తెలిపారు.

జేజేఎం పనుల పరిశీలన

వేపాడ: జలజీవన్ మిషన్ పథకంలో చేపట్టిన ఇంటింటి కుళాయిలు, పైపులైన్‌లను క్వాలిటీ కంట్రోల్ బృందం పలు గ్రామాల్లో నాణ్యతను మంగళవారం పరిశీలించారు. జిల్లాకు చెందిన క్వాలిటీ కంట్రోల్ బృందం డీఈ రమణ, ప్రభాత్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.ఆర్.వి.పైడిరాజు క్యూసీ ఏఈ రాజేష్, కార్తీక్, వేపాడ ఏఈ దేవి తదితరుల సమక్షంలో నాణ్యతను పరిశీలించారు. మండలంలో వేపాడ, పాటూరు, ఓబలయ్యపాలెం గ్రామాల్లో ఈ పనుల నాణ్యతను పరిశీలించారు.

ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి

దత్తిరాజేరు: పక్కా ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యపడుతుందని మండల ప్రత్యేక అధికారి బీటీ నాయుడు అన్నారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన పంచాయతీ పురోగతి సూచిక కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలకు ఒక్క రోజు శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి

గంట్యాడ: గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పీరుబండి హైమావతి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ పురోగతి సూచికపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిసెంట్స్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, ఏఎంఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీలను అపారిశుధ్యం లేకుండా గ్రామాలను ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి

గజపతినగరం : విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించిన డీలర్లంతా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పని చేయాలని గజపతినగరం వ్యవసాయ శాఖ ఏడీఏ అలజంగి నిర్మలా జ్యోతి అన్నారు. గజపతినగరం -2 రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లతో ఆమె మంగళవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీ డీలర్ తమ షాపులో ఉన్న స్టాక్‌ను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ ఫారమ్ ఎస్‌లో పొందు పరచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడీఏ పి.కిరణ్‌కుమార్‌తో పాటు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలు విరివిగా నాటాలి

జామి: పండ్ల మొక్కలు విరివిగా నాటాలని ఎంపీడీవో ఎస్.అప్పలనాయుడు అన్నారు. మండలంలో అలమండ, ఎ.ఆర్.పేట గ్రామాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల మొక్కలు నాటడం వలన అధిక లాభాలు కలుగుతాయన్నారు. ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ద్వారా ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఉపాధి హామీ ఏపీవో కిరణ్మయి, ఎ.ఆర్.పేట సర్పంచ్ చెల్లూరి సూరిబాబు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వేపాడ: గ్రామాల్లో పరిశుభ్రతతోనే ప్రజలకు ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీవో సూర్యనారాయణ అన్నారు. గ్రామాల్లో అంబాసిడర్లకు చెత్తను తడి, పొడిగా వేరు చేసి అందించాలని సూచించారు. సింగరాయి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమాన విధించనున్నట్టు తెలిపారు. పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.